
## ఎనగుర్తి గ్రామ సర్పంచ్ బరిలో " బీసీ బిడ్డా "..!

- **ఆదరించి అవకాశం ఇయ్యండి...**
- **గ్రామాన్ని అభివృద్ధి చేసిచూపిస్తా..**
- **సర్పంచ్ బీసీ అభ్యర్థి శ్రీనివాస్**



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్, అక్టోబర్ 05: ప్రతినిధి**

భూంపల్లి అక్బర్ పేట నూతనంగా ఏర్పడిన మండలం ఎనగుర్తి గ్రామ సర్పంచ్ గా తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ' బీసీ బిడ్డ ' పద్మశాలి కులానికి చెందిన, బీడీ కంపెనీ మునింగా పనిచేస్తున్న శర్వాణి శ్రీనివాస్ నేత బరిలో ఉన్నట్టు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి మహిళ బీడీ కార్మికులకు ఉపాధి అందిస్తూ, కార్మికుల శ్రేయస్సు కోసం పని చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కోసం గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీడీ కార్మికులు కూడా తన సేవలను గుర్తించి ఓటు ద్వారా తనను సర్పంచ్ గా గెలిపించాలన్నారు.

## దుబ్బాక జెడ్పిటిసి బరిలో " బండ "..!

- **ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి**
- **ప్రజల సమస్యలే నా సమస్యలా...?**
- **పరిష్కారమే ధ్యేయం**



**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 5 ప్రతినిధి**

దుబ్బాక మండల జడ్పిటిసి బరిలో సీనియర్ న్యాయవాది, ప్రముఖ జర్నలిస్టు, విద్యావేత్త పెద్ద చీకోడు గ్రామానికి చెందిన బండ(లాయర్ ) నర్సింలు బరిలో ఉన్నట్లు తెలుస్తుంది. దుబ్బాక జడ్పిటిసి, ఎంపీపీ ఎస్సీ కావడంతో పలువురు ఆశావులు ముందుకొస్తున్నారు. దుబ్బాకలో గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేసి, ప్రముఖ న్యాయవాదిగా, విద్యావేత్తగా పేరు సంపాదించుకున్న లాయర్ నర్సింలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దుబ్బాక జెడ్పిటిసి గా పోటీకి సిద్ధంగా ఉన్నారు. పేద కుటుంబంలో పుట్టి పేదల సాధక బాధకాలు తెలిసిన వ్యక్తి నర్సింలు. పేద ప్రజలకు న్యాయవాదిగా, ఇటు జర్నలిస్టుగా ఎంతో సేవలు చేసి వ్యక్తి. జడ్పిటిసి గా బడుగు బలహీన వర్గాలకు చెందిన పోటీ చేస్తున్నటువంటి బండ నర్సింలుకు అందరం సపోర్ట్ గా ఉండాలి.

## " మదన్న " తల్లి మృతి పట్ల ఆమె ఆత్మకు సంతాపం..

- **ఐ ఎన్ టి సి అధ్యక్షుడు ముత్యం**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ అక్టోబర్05:**

సీతారాం పల్లి ఎన్ కౌంటర్ లో అమరుడైన దుబ్బాక ఏరియా దళ కమాండర్ బిక్షపతి అలియాస్ మధు తల్లి మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం అంబేద్కర్ అవార్డు గ్రహీత, ఐ ఎన్ టి యు సి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆసపెద్ద ముత్యం(కండక్టర్) కుటుంబాన్ని పెద్ద చీకుడు గ్రామంలో పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుబ్బాక ఏరియా దళ కమాండర్ బిక్షపతి అలియాస్ మధు అన్న తల్లి మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ఆ దేవుని ప్రార్థించారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బెస్త రాజయ్య, శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# స్కందగిరిలో ఈనెల 8 నుంచి తెలంగాణ వేద విద్వాన మహాసభలు

- **శ్రీజనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ వేడుకలు**
- **హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్, మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు లు**

**సికింద్రాబాద్, అక్టోబర్ 05 ( సిద్దిపేట పవర్ ) :**

శ్రీ జనార్ధన ఆనంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ వేడుకల సందర్భంగా 25వ శ్రీ తెలంగాణ వేద విద్వాన మహాసభలు ఈనెల 8 నుంచి 12వ తారీకు వరకు స్కందగిరి శ్రీ సుబ్రమణ్య స్వామి స్వామి ఆలయ ఆవరణలో జరుగును. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం సాయంత్రం స్కందగిరి ఆలయ ఆవరణలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో నిర్వాహకులు వెల్లడించారు. శ్రీ జనార్ధన ఆనంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ చైర్మన్ తూములూరి సాయినాధ శర్మ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మానంద శర్మ లు మాట్లాడుతూ...ఈ రజతోత్సవ వేడుకలకు వేద పండితులు, వేద పాఠశాల విద్యార్థులు సనాతన ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సనాతన ధర్మాన్ని కాపాడటం, వేదవ్యాప్తికి ట్రస్ట్ ద్వారా దాదాపు 50 వేద పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఈ నెల 9న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఈనెల 10న ఎండోమెంట్ మినిస్టర్ కొండ సురేఖ,ఈ నెల 11న మంత్రి శ్రీధర్ బాబు,12న బిజెపి ప్రెసిడెంట్ రామచంద్రరావు, హైకోర్టు న్యాయమూర్తులు హాజరవుతారని వారు వెల్లడించారు. ఈసందర్భంగా మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ప్రతినిధులు ఆవిష్కరించారు. ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ జేఎన్ రావు, ట్రస్ట్ మెంబర్ జయశంకర్ లు పాల్గొన్నారు.





## మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నంగునూరు అక్టోబర్ 5 (సిద్దిపేట పవర్)**

మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకుడు జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నంగునూరు మండల బిఆర్ఎస్ నాయకులు పూజ కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కాలేజీలో మొక్కలు నాటి విద్యార్థులకు పండ్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అతని అభిమానులు పాల్గొన్నారు.




## తాజా మాజీ సర్పంచ్ స్వామి పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ :05**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ స్వామి తండ్రి కొంచెల్మి మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎఫ్డిసి మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లి మల్లయ్య భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





## వైభవంగా అమ్మవారి నిమజ్జన ఊరేగింపు

**సికింద్రాబాద్, అక్టోబర్ 05 ( సిద్దిపేట పవర్ ):**

బన్సీలాల్ పేట్ డివిజన్ గొల్ల కొమురయ్య కాలనీలో ఆదివారం అమ్మవారి విగ్రహం ఊరేగింపు వైభవంగా సాగింది. దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారిని విగ్రహాన్ని నిమజ్జోత్సవానికి హుస్సేన్ సాగర్ కు తరలించారు. బ్యాండ్ మేళాల మధ్య ఆటపాటలతో ఈ ఊరేగింపు కనుల పండుగా సాగింది. మోండా మార్కెట్ కూరగాయల హోల్ సేల్ వ్యాపారుల సంఘం నాయకులు కోడూరు రాజు, ప్రీతం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. గొల్ల కొమురయ్య కాలనీ నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు వివిధ ప్రాంతాల గుండా హుస్సేన్ సాగర్ కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఇ. చంద్రశేఖర్ లతో పాటు స్థానిక నాయకులు వేణు పవన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ అనాథలకు దుస్తులు మందుల పంపిణీ

**సికింద్రాబాద్, అక్టోబర్ 05 (సిద్దిపేట పవర్)**

హైదరాబాద్ సిటీలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులను గుర్తించిన స్కై ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం దుస్తులు, ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఔషధాలను అందించి, ప్రమాదాల బారిన పడిన వారికి ప్రథమ చికిత్సను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.



## అలిరాజపేట మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల యాదయ్య మృతి

- **కుటుంబ సభ్యులను పరామర్శించిన రజక సంఘం నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవపూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల యాదయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల క్రితం అలీరాజపేట గ్రామ ఉపసర్పంచ్ గా రాచమల్ల యాదయ్య అందించిన సేవలు మరువరానివి అన్నారు. రజకుల సమస్యల పరిష్కారంలో కూడా ఆయన పలు రకాల సేవలు అందించారన్నారు. రజకుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో రజకుల ఐక్యత కోసం జగదేవ పూర్ మండల రజక సంఘం నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం మర్కుక్ మండల పరిధిలోని కరకపట్ల గ్రామంలో మృతి చెందిన మైస నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం కోశాధికారి జగదేవపూర్ మండలం రజక సంఘం ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ యాదగిరి అక్కారం నరసింహులు ఆలీరాజపేట మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల రమేష్ రాచకొండ సీతయ్య రాచమల్ల నరసింహులు కిష్టయ్య కనకయ్య యాదగిరి సత్తయ్య దుర్గయ్య భూమయ్య నర్సింహులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- **తలకొక్కుల రాజు ఎన్నికల పరిశీలకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

గజ్వేల్ మండలం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల ఎన్నికల పరిశీలకులు తలకుక్కుల రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల తేదీ 5 ఆదివారం రోజున ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం సమీపంలో గల పద్మశాలి ఫంక్షన్ హాల్ వద్ద ఉదయము 11 గంటలకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తేదీ 7. 10 .25 రోజున నుండి 8.10.2025 రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామన్నారు.తేదీ 9 .10.25 నామినేషన్ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. తేదీ10.10.25నామినేషన్ ఉపసంహరణ జరుగుతుందని తేదీ 11. 10. 25 రోజున ఉదయం 11గంటలకు నామినేషన్ వేసిన అభ్యర్థులకే ఎలక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడింది అన్నారు.సాయంత్రం 6 గంటలకు తుది జాబితా ప్రకటన. తేదీ 13. 10.25 సాయంత్రం 6:00పీఎం గంటలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ విడుదల. తేదీ 19. 10. 25 ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి3 పీఎం గంటల వరకు పోలింగ్ జరుపబడును 4:00పీఎం గంటలకు ఓట్ల లెక్కింపు జరుగును. సాయంత్రం 5 :00పీఎం గంటల గెలిచిన అభ్యర్థుల ప్రకటన చేయబడును.5:30 నిమిషములకు గెలిచిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని ఎన్నికల పరిశీలకులు తలకుక్కుల రాజు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్ రాష్ట్ర కార్యదర్శి స్వర్గం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్ , సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంగం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, ఎన్నికల కమిటీ సభ్యులు తలకొక్కుల దేవదాస్,చంద్రం సార్ పెంటయ్య, కృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ పద్మశాలి రాష్ట్ర నాయకులు రాజేశం, పద్మశాలి జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, తుమ్మ నరసింహులు గాడిపల్లి విజయ్ కుమార్ రమేష్ ,మధుసూదన్, దేవసాని వాసుదేవ్, కోట కిషోర్, మల్లేశం. దేవసాని పోశెట్టి పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు.

